తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
12 డిసెంబర్ 2024

పేజీలు : 08



Follow :

# వైద్య రంగానికి ప్రాధాన్యత

- **అర్థనారీశ్వర స్వరూపాలు ట్రాన్స్ జెండర్‌లు**
- **వారి సంక్షేమానికి ప్రభుత్వము కట్టుబడి ఉంది**
- **మంత్రి దనసరి అనసూయ సీతక్క**




**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 11(జనంసాక్షి) :** రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన తెలంగాణ సమాజంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వైద్య రంగానికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో ఐటీడీఏ ఏటూరునాగారం ద్వారా మంజూరైన (6) ఈఎంఆర్ఐ 108 సర్వీస్ అంబులెన్స్ లను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., ఐటిడిఎ పిఓ చిత్రా మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటివరకు ములుగు జిల్లాలోని అన్ని మండలాలలో (9) ఈఎమ్ఆర్ఐ 108 సర్వీసు అంబులెన్స్ లు ప్రజలకు అత్యవసర ఆరోగ్య సేవలు అందిస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ములుగు జిల్లాలో (30) కిలో మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం కలిగిన (4) మారుమూల గిరిజన మండలాలు అయిన మంగపేట, తాడ్వాయి, ములుగు, నూగురు వెంకటాపురం మండలాలకు అదనంగా మరో (4) కొత్త ఈఎంఆర్ఐ 108 సర్వీసు అంబులెన్స్ లను మంజూరు చేయడం జరిగిందనీ అన్నారు. అలాగే ఐటీడీఏ పరిధిలోని మహబూబాద్ జిల్లా గిరిజన మండలాలు గంగారం, గూడూరు మండలాలకు అదనంగా మరో (2) ఈఎంఆర్ఐ 108 సర్వీసు అంబులెన్స లను కేటాయించబడినవని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైత్రి ట్రాన్స్ వుమెన్ క్లినిక్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు అర్థనారీశ్వర స్వరూపాలని, సమాజం లో ఎన్నో విధాలుగా అవమానాలు, ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారి సంక్షేమానికి ప్రభుత్వము కట్టుబడి ఉందని అన్నారు. వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుందని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా మైత్రి ట్రాన్స్ జెండర్ క్లినిక్ లను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే జిల్లా కేంద్రంలోని మిగతా 2లో..

# మంచిర్యాల జిల్లాలో విషాదం

- **అప్పుల బాధతో పురుగుల మందు తాగిన కుటుంబం**
- **ముగ్గురు మృతి... మరొకరి పరిస్థితి విషమం**



**మంచిర్యాల, డిసెంబర్11 (జనంసాక్షి) :** అప్పుల బాధతో ఓ కుటుంబం పురుగుల మందు తాగటంతో ముగ్గురు మృతి చెందగా.. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన మంగళవారం జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేటలో మంగళవారం చోటు చేసుకున్నది. మొండయ్య (55) అనే రైతు అప్పుల బాధతో భార్య శ్రీదేవి (50), కూతురు చ్చైతన్య (22), కొడుకుతో కలిసి పురుగుల మందు తాగారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత వారిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మొండయ్య, భార్య శ్రీదేవి, కూతురు చ్చైతన్య ప్రాణాలు కోల్పోయారు. కొడుకు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం అలుముకున్నది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అప్పుల బాధ భరించలేక ఉసురు తీసుకోవడంతో పలువురు కన్నీటి పర్యంతయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

**కాసిపేట డిసెంబర్ 11 (జనం సాక్షి) :** 55వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా సేఫ్టీ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ రావు, జీఎం, మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి.దేవేందర్ మరియు ఏరియ, కె రఘుకుమార్ జి.ఎం సేఫ్టీ( బెల్లంపల్లి రీజియన్ ) ఏరియ, సేఫ్టీ ఆఫీసర్ ఎం.రవీందర్ గారు కాసిపేట-02 గనిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని రక్షణ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ రావు, అన్నారు. అనంతరం మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ శ్రీ జి. దేవేందర్ గారు మాట్లాడుతూ..రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని,రక్షణ తో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ మందమర్రి ఏరియ వారిచే కోల్ కట్టర్ విధులు నిర్వహిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో లఘు నాటిక అందరినీ ఆకర్షించు కుంది. ఈ కార్యక్రమంలో కె.రఘు కుమార్ జి.ఎం సేఫ్టీ (బెల్లంపల్లి రీజియన్ ) ఏ.ఐ.టి.యు.సి మందమర్రి ఏరియ బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, శ్రీనివాస్ రావు, జీఎం,కన్వీనర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, శ్రీనివాస్, డీజీఎం గని మేనేజర్ లక్ష్మీనారాయణ, సేఫ్టీ అధికారి రవిశంకర్, సంక్షేమ అధికారి భార్గవ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు ఉధృతం చేస్తాం

- **సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి దావూద్**



**ఏటూరునాగారం, డిసెంబర్ 11(జనంసాక్షి) :** సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం బండారి నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నూతనంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికైన ఎండి దావూద్ మాట్లాడుతూ ఈనెల 6, 7 తేదీలలో జరిగిన జిల్లా రెండవ మహాసభలను జయప్రదానికి ఆర్థికంగా, హార్థికంగా సహకరించిన ఉద్యోగులకు, రైతులకు, కార్మికులకు వ్యవసాయ కూలీలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి జయప్రదానికి కృషిచేసిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా,యూట్యూబ్ ఛానల్స్ మిత్రులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతాంగ, కార్మికుల, ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని ఇప్పటి వరకు ఏదైతే ఉద్యమాలు నిర్వహించారో అంతకు రెట్టింపు ఉత్సాహంతో సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి పది సంవత్సరాలు మన రాష్ట్రాన్ని వెనక్కి తీసుకువెళ్లారని బడ్జెట్లో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా చేసి ఇప్పుడు ఫామ్ హౌస్ కు పరిమితమైయ్యాడని గత ప్రభుత్వ పాలకూల కు భిన్నంగా పరిపాలించాల్సిన ప్రస్తుత ప్రభుత్వం అంతకుమించిన బొంతలాగా అయ్యిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ పాలన లాగా కాకుండా ఏదైతే ప్రజాపాలన అంటున్నారు అది చేసి నిరూపించుకోవాలిగాని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకొని అబ్బం గడుపుకోవద్దని హితవు పలికారు. ఏదైతే ఆరు గ్యారెంటీ లు అన్నారో అవి అమలు చేయాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, సన్నధాన్యం పేరుతో ముతక ధాన్యానికి బోనస్ ఇవ్వడం లేదని రైతుల పండించిన ప్రతి గింజలకు ప్రకటించాలని, రుణమాఫీ రెండు లక్షలకు అనేకసార్లు డెడ్లైన్లు పెట్టారు కాని ఇంతవరకు అమలు పరచలేదని, ఈ ప్రాంతంలో రైతులు ఎక్కువగా మిర్చి, వరి పండిస్తుంటారని మిర్చి ధర లేనప్పుడు దాచి పెట్టుకోవడానికి గుంటూరు, వరంగల్, ఖమ్మం లాంటి సుదూర ప్రాంతాలకు తీసుకు వెళ్లాల్సి వస్తుందని సీతల గిడ్డంగులు ఏర్పాటు చేసి మిర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి చిటమట రమేష్, మండల కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, బోట కృష్ణ, జాగటి రవితేజ,బాలాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిపై చేసిన ఆరోపణలకు బహిరంగ చర్చకు సిద్ధమా?

- **మండల కాంగ్రెస్ కార్యదర్శి మాడుగుల సంపత్ కుమార్**



**భీమదేవరపల్లి డిసెంబర్ 11(జనం సాక్షి) :** పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కరీంనగర్ బిజెపి ఎంపీ బండి సంజయ్, హుస్నాబాద్ నియోజకవర్గం లో ఏమి అభివృద్ధి చేశాడని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాడుగుల సంపత్ విమర్శించారు. భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో అభివృద్ధి చేసింది ఏది హుస్నాబాద్ కు తెచ్చిన నిధులు ఎన్ని ఒక్క సంవత్సరంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిలో మీరు చేసింది అనువంత లేదు దాన్ని దృష్టిలో ఉంచుకొని బిజెపి నాయకులు మాట్లాడాలి అన్నారు. మీకు ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నారా అని సవాలు విసురుతున్నామని పేర్కొన్నారు.కొత్తకొండ వీరన్న దేవాలయంపై సవతి ప్రేమ చూపిస్తూ ఉన్న బిజెపి దేవాలయ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారో కేంద్రం ప్రభుత్వము నుండి అమలులో ఉన్న ప్రసాదం పథకం ద్వారా కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గానికి ఎన్ని నిధులు కేటాయిచారో చెప్పాలిని చెప్పాలని అన్నారు.గత సంవత్సరం నుండి హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న దేవాలయాలకు హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్ని నిధులు కేటాయించారు.అనేది మేము తెలుపుతాం అభివృద్ధి చేయలేని మీరే ఆరోపణలు చేస్తే అభివృద్ధి చేసే మేము ఊరుకునేది లేదు హెచ్చరించారు. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకొని అభివృద్ధి కోసం ముందుకు రండి కేంద్ర ప్రభుత్వం నుండి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించి మాట్లాడండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీపతి సంపత్,అంబాల మంజుల ,కొండ్ర సత్యం తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగానికి ప్రాధాన్యత

ఏరియా దవాఖాన లో మైత్రి ట్రాన్స్ వుమెన్ క్లినిక్ ను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. సమాన గౌరవం, సమగ్ర వైద్యం అనే నినాదంతో ట్రాన్స్ జెండర్ సాధికారత, సంక్షేమం లో భాగంగా ఏర్పాటుచేసిన క్లినిక్ లను ట్రాన్స్ జెండర్ లు తప్పక వినియోగించుకోవాలని, వైద్యారోగ్య పరీక్షలు చేయించుకొని, తగిన వైద్య సేవలు పొందాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ క్లినిక్ ల ద్వారా ఆరోగ్య /ఆరోగ్యేతర సేవలపై కౌన్సిలింగ్, లింగ ఆధారిత సేవలు, సాధారణ ఆరోగ్య సేవలు, సంక్రమించే వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నందున ట్రాన్స్ జెండర్ లు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలోని 30 మంది ట్రాన్స్ జెండర్లకు 9 మంది కి ట్రాన్స్ జెండర్ ఐడి కార్డు మరియు సర్టిఫికేట్ ఇవ్వడం జరిగిందని, ట్రాన్సె జెండర్ లకు ప్రభుత్వ ఆర్థిక పునరావాస పథకం కింద నాన్ బ్యాంక్ లింకేజి కింద 100% శాతం సబ్సిడీ కింద 50,000 రూపాయలు ఇద్దరు ట్రాన్స్ జెండర్ లకు ఇవ్వడం జరిగిందని, అలాగే ట్రాన్స్ జెండర్ లకు స్వయం ఉపాధి కొరకు వారికీ టైలరింగ్ ట్రైనింగ్ కొరకు ప్రతిపాదనలు తీసుకోవడం జరిగినదనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఎంఅండ్ హెచ్ఓ గోపాలరావు, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష, ఐటీడీఏ జిల్లా ఉప వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ కె. క్రాంతి కుమార్, ఐటీడీఏ స్టాటిస్టికల్ ఆఫీసర్ రాజ్ కుమార్, ప్రోగ్రామ్ మేనేజర్ మహేందర్, ట్రాన్స్ జెండర్ సంఘం జిల్లా నాయకురాలు కల్పన, ఇందు, ట్రాన్స్ జెండర్ ప్రతినిధులు, మైత్రి ట్రాన్స్ క్లినిక్ డాక్టర్లు, ఎఫ్ఆర్ఓ గణేశ్, డీసీపీవో ఓంకార్, డిఎంసి రమాదేవి, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ నరేష్, డి సి పి యు, సిహెచ్ఎల్, డి హెచ్ ఈ డబ్ల్యూ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులపై దాడి అమానుషం







- **మోహన్ బాబు పై కఠిన చర్యలు చేపట్టాలి**

నిర్మల్ బ్యూరో, డిసెంబర్11,జనంసాక్షి,, మీడియా కవరేజ్ కి వెళ్లిన జర్నలిస్టులపై దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యలయం ముందు నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆందోళన చేపట్టి ఆర్డఓ రత్నకుమారికి మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి లు బద్రి శ్రీనివాస్, కోటగిరి గోపి,జర్నలిస్టులు పాల్గొన్నారు.

**గోవిందరావుపేట (జనంసాక్షి) :** దాడిని ఒక ముక్త కంఠంతో ఖండిస్తున్నామని లక్నవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోడం సారంగపాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాత్రికేయులపై దాడిని నిరసిస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ సృజన్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నిరసన కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. సిపిఐ ఎం నాయకులు గుండు రామస్వామి బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి నెమలి నరసయ్యలు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు సామా బుచ్చిరెడ్డి, బత్తిని వెంకట్, తుక్కని ఎల్లారెడ్డి, కళ్లెం రవి తదితరులు పాల్గొన్నారు.

**భూపాలపల్లి, డిసెంబర్ 11 (జనం సాక్షి):** నటుడు మోహన్ బాబు పై కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని టీయూడబ్ల్యూజే ఐజేయు భూపాలపల్లి జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీశ్, సామంతుల శ్యామ్ లు బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.

**ములుగు బ్యూరో,డిసెంబర్11 (జనం సాక్షి):** ములుగు జిల్లా కేంద్రంలో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో మీడియాపై సినీ నటుడు మోహన్ బాబు దాడిని ఖండిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిరసన తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ హైదరాబాదులో మంగళవారం మంచు మోహన్ బాబు మీడియాపై దాడి చేయడం హేమమైన చర్య అని అన్నారు.తక్షణమే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మోహన్ బాబు మీడియా ప్రతినిధులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు.మీడియా ప్రతినిధులపై దుర్భాషలాడుతూ దాడి చేయడం సరికాదని అన్నారు.మీడియాపై దాడులు చేసే వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ సంఘాలు ఆరోపించాయి. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షఫీ అహ్మద్, పిట్టల మధుసూదన్, జంగిలి కోటేశ్వరరావు,గాదం దేవేందర్, జాలిగం శ్రీనివాస్,గట్టు ప్రశాంత్ గౌడ్,నగ్రా రఘువీర్,ముకులోతు శరత్, మహమ్మద్ జలీల్, మాట్ల సంపత్,తోట అనిల్ కుమార్, ఆలుగొండ రమేష్, నల్లబెల్లి సాంబయ్య, గుగ్గిళ్ళ సుజన్, బానోతు వెంకన్న,సంజీవ, పొనుగంటి స్వామి, ఆవుల వెంకన్న, సతీష్, సుమన్, బిక్షపతి, హరీష్, హరినాథ్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## 14న భూపాలపల్లిలో మంత్రుల పర్యటన..

- **హెలీప్యాడ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే..**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఈ నెల 14న భూపాలపల్లి నియోజకవర్గంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ పర్యటన ఖరారైంది. ఈ మేరకు బుధవారం సాయంత్రం రేగొండ మండలం రామన్నగూడెం క్రాస్ రోడ్డు వద్ద హెలీ ప్యాడ్ కోసం అనువైన స్థలాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రుల పర్యటన ఖరారు అయినందున తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బీ, పోలీసు అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. హెలీప్యాడ్ నిర్మాణ పనులను ఈరోజు రాత్రి నుండే ప్రారంభించాలని చెప్పారు. రేపు రాత్రి వరకు నిర్మాణ పనులు పూర్తి చేయాలని, అందుకు స్థానిక నాయకుల సహకారం తీసుకోవాలని అక్కడున్న అధికారులకు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఆర్ అండ్ బీ డీఈ గౌస్ పాషా, చిట్యాల సర్కిల్ సిఐ మల్లేష్, రేగొండ ఎస్సై సందీప్, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఇంచార్జి సీడీపీఓ విజయగౌరి



**నిర్మల్ డిసెంబర్11 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని శరద్ మహల్ సెక్టార్ పరిధిలోని గొల్లపెట్ అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం నిర్మల్ ప్రాజెక్టు ఇంచార్జి సీడీపీఓ విజయ గౌరి సందర్శించారు. ఈసందర్భంగా పిల్లల బరువు,ఎత్తులను చెక్ చేసి అంగన్వాడీ ఉపాధ్యాయులకు, పోశకులు పలు సూచనలు చేశారు. పిల్లలకు ప్రతిరోజూ బాలామృతం, కోడిగుడ్లు, అందజేయాలని, ఎత్తు, బరువు తక్కువగా ఉన్న పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఆకు కూరలు,పుదీనా, కార్వేపాకు,తోట కూర,వాటితో న్యూట్రీ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు,ఆయాలు,పోశకులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన ఎరువులను వాడాలి

**జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్**



**దస్తూరాబాద్ డిసెంబర్ 11 (జనంసాక్షి):** రైతులు నాణ్యమైన ఎరువులను వాడాలని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ భాస్వరపు జీవన ఎరువును పిఎస్బి (పాస్ఫో సాల్యుబూలైజింగ్ బ్యాక్టీరియా) వాడాలని ఆయన అన్నారు. ఇది ఒక జీవన ఎరువని, మొక్కకు ఎరువు అందని స్థితిలో ఉన్న భాస్వరం ఎరువుని కరిగించి మొక్కకు అందేలా చేస్తుందని అన్నారు. దీని వల్ల వేరు వ్యవస్థ దృడంగా ఉంటుందని అంతే కాకుండా నేల ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. పంట దిగుబడి పెరుగుతుందని 50 శాతం వరకు డీఏపీ కాంప్లెక్స్ ఎరువుల వాడకం తగ్గించవచ్చని ఎకరానికి ఒక లీటరు బాటిల్ సరిపోతుందని ఆయన తెలిపారు. భూ సారం పెరిగి లాభదాయకమయిన సూక్ష్మ జీవుల ను పెంచేలా దోహదపడుతుందని తెలిపారు. దీనిని పశువుల పేడలో గాని, ఇసుకలో గాని కలిపి మొక్క పాదులో వేసుకోవాలని ఇది వేసుకున్న తర్వాత నాలుగు రోజుల వరకు ఎలాంటి రసాయనాలు వాడకూడదని అన్నారు. రైతులు ఎరువులు వేసిన తరువాత కూడా ఈ ఎరువును ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ ఎరువుని అన్ని పంటలకు వాడొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి మానస, వ్యవసాయ విస్తీర్ణ అధికారి తిరుపతి పాల్గొన్నారు.

## కాసిపేట మండలంలో డీపీవో ఆకస్మిక తనిఖీ

**కాసిపేట డిసెంబర్ 11 (జనం సాక్షి) :** కాసిపేట మండలంలోని కోమటిచేను, కోనూరు ,కొండాపూర్, దేవాపూర్ గ్రామపంచాయతీలను జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలోని సెగ్రిగేశన్ షేడ్‌ను సందర్శించి గ్రామపంచాయతీలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులను నిర్వహిస్తూ తడి చెత్తతో వర్మి కంపోస్ట్ తయారు చేయాలని ఆదేశించారు. ఈనెలాఖరు వరకు ఇంటి పన్నులు వంద శాతం వసులయ్యేలా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో రికార్డులను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రస్తుతం పంచాయతీలలో యాప్ ద్వారా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు ఇచ్చారు.

# రాజీమార్గమే రాజమార్గం నినాదంతో కేసుల పరిష్కారం చేసుకోవాలి

◆ న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్ పి నారాయణ బాబు



**భూపాలపల్లి, డిసెంబర్ 11 (జనంసాక్షి):**జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలి . రాజి మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని మనసులో నాటుకోవాలి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో డిసెంబర్ 14 తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు సూచనలు చేశారు. జడ్జి గారు మాట్లాడుతూ ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జిగారు పేర్కొన్నారు.

### భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆస్పత్రిలో వైద్యుల

# కొరత స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించిన మోట పలుకుల రమేష్




**భూపాలపల్లి, డిసెంబర్ 11 (జనంసాక్షి):**బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో, మంగళవారం సాయంత్రం జరిగిన ,స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించిన పలు సమస్యలపై ఏఐటిసి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ మీడియాకు వివరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని , జిల్లా కేంద్రంలో ఉన్న డాక్టర్లతో కొరతను నివారించాలని అన్నారు. .కృష్ణ కాలనీ కార్లమర్క్స్, కృష్ణ కాలనీ డిస్పెన్సర్ డాక్టర్లను అందుబాటులో ఉంచాలని , రామప్ప కాలనీలో నూతన డిస్పెన్సరీలను ఏర్పాటు చేయాలని కోరడ జరిగిందన్నారు. సింగరేణి క్వార్టర్స్లో చాలా సమస్యలు తెలిపారు వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. రామప్ప కాలనీలో అన్ని వసతులు పూర్తిగా ఏర్పాటు చేయాలన్నారు. కేటికేఓసిత్రీలో సిమ్ 2 నుండి సిమ్ 3 టన్నెల్ రైడింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా ఉద్యోగులకు అర్హతకు తగ్గ ఉద్యోగాలు కల్పించి సమస్యను పరిష్కరించాలని స్ట్రక్చర్ మీటింగ్లో కోరడం జరిగిందని తెలిపారు. యాజమాన్యం ఈ అనేక కార్మిక సమస్యలను, దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరలో పరిష్కరి స్తామని హామీ ఇచ్చారని తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలుని ర్వహించే ఏఐటీయూసీని కార్మి కులంతా ఆదరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమ స్యల పరిష్కారం కోసం స్పందించిన జిఎంకు ఏఐటియుసి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రా ంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు బాలికల అపహరణ నిర్మూలన ప్రతి పౌరుడు బాధ్యత




**భూపాలపల్లి, డిసెంబర్ 11 (జనంసాక్షి):**నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో స్త్రీ హింసపై అవగాహన సదస్సు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్( జేఆర్సి-కేఎస్సిఎఫ్) సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో రాజ్ కమల్ రెడ్డి , డిస్టిక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల ఆధ్వర్యంలో, అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక పక్షోత్సవాలు ముగుస్తున్న, సందర్భంగా.ప్రస్తుత సమాజంలో బాలికలపై స్త్రీలపై జరుగుతున్న లైంగికంగా సామాజికంగా మానసికంగా శారీరికంగా వేధిస్తూ అవసరాలు తీర్చే ఆట బొమ్మగా చూస్తున్న పురుష అహంకార వైఖరిని ఆలోచన విధానాన్ని ఖండించాలంటూ, సమాజంలో స్త్రీ తన ఉనికిని చాటడానికి అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ, సృష్టికర్త అయిన స్త్రీ అన్ని చోట్ల హింసకు అవహేళనకు అఘైత్యాలకు గురి అవుతున్న సహనానికి సంకేతమై నిలిచిన స్త్రీ జాతినీ అనునిత్యం వేధిస్తూ దాడులకు పాల్పడుతున్న, విధానాలను నిలదీస్తూ బాల కార్మికుల, బాల్య వివాహాల, బాలిక అపహరణ నిర్మూలన ప్రతి భారతీయుడి ప్రధాన బాధ్యత, అంటూ , బాలల రక్షణ భారతదేశ భవితకు బాటలు వేయాలంటూ స్త్రీలు ఎక్కడ పూజించబడతారో, గౌరవించబడతారో, రక్షించబడతారో, అక్కడ దేవతలు కొలువు తీరుతారని సుఖ సంతోషాలు వెల్లువిరుస్తాయని జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల ప్రసంగంతో విద్యార్థుల గొంతులు నినాదమై మోగింది క్రొవ్వత్తులతో నిరసనలైసాగింది.

# మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

◆ వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి ◆ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వద్ద జర్నలిస్టుల భారీ నిరసన



**వరంగల్ బ్యూరో,(జనంసాక్షి):** మీడియా ప్రతినిధులపై దాడి చేసి విచక్షణా రహితంగా వ్యవహరించిన నటుడు మంచు మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. విధి నిర్వహణలో ఉన్న టీవీ9 జర్నలిస్ట్ రంజిత్, టీవీ 5 కెమెరామెన్ సూర్యం, ఈటీవీ కంట్రిబ్యూటర్ లపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేసిన ఘటనను ఖండిస్తూ జర్నలిస్ట్ యూనియన్ల నేతలు, పలువురు జర్నలిస్టులు నల్లబ్యాడ్జిలు, హెల్మెట్లు ధరించి భారీ నిరసనకు దిగారు. కేంద్రం స్పందించి ఆయనకు ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నటుడు మోహన్ బాబు, ఆయన అనుచరుడి వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేస్తూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులపై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. మోహన్ బాబును అరెస్టు చేసి చేయాలని, ఆయనపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నల్లబ్యాడ్జిలు, తలలకు హెల్మెట్లు ధరించి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం తక్షణమే మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకొని మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి అమర్, టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్.లెనిన్, జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేణుమాధవ్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, సీనియర్ జర్నలిస్టులు గిడుగు కృష్ణమోహన్, పొగాకుల అశోక్, కేకే, టీయూడ్బ్ల్యూజే-143 వరంగల్ జిల్లా కన్వీనర్ కక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్, జర్నలిస్టులు పబ్బు సతీష్, వేణు, తిరుపతి, వెంకటరత్నం, రవిచంద్ర, చేతి శ్రీనివాస్, గొట్టె వెంకన్న, వేణుప్రసాద్,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగ శ్రీను, సహాయ కార్యదర్శి పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు గుండబోయిన దిలీప్, దొమ్మటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్, బూరం ప్రశాంత్, తోట తిరుమల్, అనిల్, వెంకట్, రాకేష్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

### సనాతన ధర్మాన్ని రక్షించడం

# అందరి బాధ్యత బలరాం జాదవ్



**నేరడిగొండ, డిసెంబర్11(జనంసాక్షి):** మనదేశ సంస్కృతి, సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు.బుధవారం రోజున మండలంలోనిబుద్ధికొండ-తేజాపూర్లో గల శ్రీ సద్గురు శబరి మాతాజీ ఆశ్రమ 29వ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మ ఆశీర్వాదం, స్వామివారి ఆశీర్వాదం తీసుకున్న రాష్ట్ర ఆధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్.ఈ కార్యక్రమంలో బలరాం మాట్లాడుతూ మనదేశ సంస్కృతి, సనాతన ధర్మం మరి ఏ ఇతర దేశాలలో ఉండదని.ఇట్టి సనాతన ధర్మాన్ని కాపాడి రాబోయే తరాలకు అందివ్వడం మనందరి బాధ్యత, దేశం సుభిక్షంగా ఉండాలంటే ధర్మం రక్షించబడాలి,మన హిందూ ధర్మం చాలా గొప్పది కాబట్టే ప్రపంచంలో భరతమాత పేరు చెప్పగానే దేశాలు భయపడతాయని అన్నారు.ఇట్టి కార్యక్రమానికి నన్ను కూడా ఆహ్వానించి భాగస్వామ్యం చేసినందుకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కమిటీ సభ్యులు పిలవగానే వచ్చినందుకు బలరాంని శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# బదిలీపై వెళ్లిన కోర్టు డ్యూటీ ఆఫీసర్కు ఘనసన్మానం



**నెరడిగొండ డిసెంబర్11(జనంసాక్షి):** ప్రతి ఉద్యోగి ఉద్యోగరీత్యా బదిలీపై వెళ్లడం సహజమేనని ఇచ్చోడ సిఐ భీమేష్ అన్నారు.బుధవారం రోజున మండల కేంద్రంలోని పోలీస్టేషన్లో విధులు నిర్వహిస్తున్న గిత్తే నాగనాథ్ హెడ్ కానిస్టేబుల్ (కోర్టుడ్యూటీఆఫీసర్)ఇచ్చోడ మండల ంలోని జల్ద గ్రామానికి చెందినవారు. ఇతను బాధ్యతాయుతంగా పనిచేసి ఉద్యోగరీత్యా నెరడిగొ ండ పీఎస్ నుంచి నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ పోలీస్టేషన్కు బదిలీపై వెళుతున్న సందర్భంగా ఆయనను ఇచ్చోడ సిఐ భీమేష్,నెరడిగొండ ఎస్ఐ శ్రీకాంత్లు ఘనంగా సన్మానించారు.

# ఏపీజీవీబీ బ్యాంకు సేవలు కళాజాత ప్రదర్శన



**గోవిందరావుపేట (జనంసాక్షి):** మండల ప్రజానీకానికి, ఖాతాదారులకు, మహిళా సంఘాలకు ఏపీజీవీబీ బ్యాంకు అందిస్తున్న సేవలు రుణాలు ఇన్సూరెన్స్ తదితర అంశాలను బ్యాంకు మేనేజర్ రాజకుమార్ దుబే వివరించారు బుధవారం మండలంలోని పసర గ్రామంలో ఏపీజీవీబీ బ్యాంక్ నాబార్డ్ వారి సౌజన్యంతో పిఐఎల్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ పథకం, తక్కువ వడ్డీ పై బంగారు ఆభరణాలపై రుణాలు, వ్యవసాయ పంట రుణాలు, రెన్యువల్స్, డ్వాక్రా రుణాలు, పావలా వడ్డీలు, స్వయం సిద్ధ రుణం, హౌసింగ్ లోన్, కార్ లోన్, ముద్ర లోన్, చేతివృత్తుల వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ లోన్, సైబర్ నేరాలు మోసాలు ఇలా ఎన్నెన్నో అంశాలపై మేనేజర్ తో పాటు విఆర్ఎస్ కళా బృందం కళాజాత ప్రదర్శన ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు వి శాంతారామ్ వి శ్రీనివాస్ ఫీల్డ్ ఆఫీసర్ డ్వాక్రా మహిళలు పొదుపు సంఘాలు బ్యాంకు మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మండలంలో ముగిసిన సీఎం కప్ 2024 క్రీడలు



**మరిపెడ, డిసెంబర్ 11 (జనంసాక్షి):** సోమవారం ప్రారంభమైన సీఎం కప్ 2024 మరిపెడ మండల సాయి క్రీడలు మంగళవారంతో ముగిశాయి. సీఎం కప్ 2024 కార్యక్రమానికి గాదె అనితా దేవి ముఖ్య అతిథులుగా, వారితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, మండల పిడి రాజకుమారి హాజరయ్యారు. కబడ్డీ పోటీలలో మరిపెడ ప్రథమ స్థానం, సీతారాంపురం ద్వితీయ స్థానం పొందారు. ఖోఖో లో మహాత్మ జ్యోతిబా పూలే ప్రథమ స్థానం సాధించగా సెయింట్ ఆగస్టిన్ ద్వితీయ స్థానం సాధించారు. ఓపెన్ క్యాటగిరిలో సోషల్ వెల్ఫేర్ ప్రథమ స్థానం, ట్రైబల్ వెల్ఫేర్ ద్వితీయ స్థానం పొందారు. రూరల్ విభాగం కబడ్డీ లో చిల్లంచెర్ల ప్రథమ స్థానం, గుండెపుడి ద్వితీయ స్థానం పొందారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన ఈ క్రీడాకారులు 16 డిసెంబర్ 2024 నుండి జరిగే మహబూబాబాద్ లో జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పీడీలు రాజకుమారి, రవీందర్, శ్రీకాంత్, స్వప్న, ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతిలో గొర్రెల పెంపకం పై శిక్షణ కార్యక్రమం

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 11 (జనం సాక్షి) :** కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు వారి ఆధ్వర్యంలో కేంద్ర మాంస పరిశోధన సంస్థ వారి సౌజన్యంతో శాస్త్రీయ పద్ధతిలో గొర్రెల పెంపకం పై శిక్షణ కార్యక్రమం మరియు రైతులమేళా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న అధ్యక్షతనా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ రాజన్న, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ గారు ముఖ్య అతిథులతో కలిసి కృషి విజ్ఞాన కేంద్రం మామ్నూరు వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించడం జరిగినది తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ బసవరెడ్డి ప్రిన్సిపల్ సైంటిస్ట్, ఎన్ఎమ్ఆర్ఐ, పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్, ప్రొఫెసర్ అండ్ హెడ్ లైవ్ స్టాక్ ప్రొడక్షన్ డిపార్టుమెంటు డాక్టర్ మహేందర్, వరంగల్ జిల్లా పశువైద్య అధికారి గారి డాక్టర్ బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా గొర్రెలపెంపకం పై రూపొందించిన చిరు పుస్తకం ఆవిష్కరణ చేయడం జరిగింది . ముఖ్యఅతిథి డాక్టర్ బాస్వరెడ్డి మాట్లాడుతూగొర్రెల మాంసానికి డిమాండ్ ఎక్కువ ఉన్నందువలన రైతులు గొర్రెల పెంపకం పై




దృష్టి సారించాలని కోరారు. అలాగే ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతులను కోరడం జరిగినది. సాంద్రపద్ధతిలో గొర్రెల పెంపకం వాణిజ్య పరంగ చేపట్టాలి అని తెలియజేశారు. డాక్టర్ కిషన్ విస్తరణ సంచాలకులు మాట్లాడుతూ రైతులకు గొర్రెల పెంపకంలో శాస్త్రీయ పద్ధతిలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ రైతులు కేవలం వ్యవసాయమే కాకుండా అధిక లాభం పొందడం కొరకై వ్యవసాయంతో పాటు గొర్రెల పెంపకం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ పాడి పశువులతోపాటు జీవాల పెంపకం రైతులు అవలంబించాలని అదేవిధంగా బ్యాంకు యొక్క రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగినది. నేషనల్ లైవ్స్టాక్ మిషన్ ద్వారా గొర్రెల లోన్ ఎలా పొందవచ్చో వివరించారు. దానికి ముందు ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరేశ్వరి గొర్రెలను ఎంపిక చేసుకోవడంలో తీసుకోవాల్సిన మెలకువల గురించి రైతులకు శిక్షణ ఇచ్చారు. డాక్టర్ విజయ్ భాస్కర్ గొర్రెలలో పోషణ యాజమాన్యం గురించి వివిధ దశలలో గొర్రెలకు ఎటువంటి మేత పెట్టుకోవాలి అనేది చర్చించడం జరిగినది. డాక్టర్ సాయి కిరణ్ మాట్లాడుతూ గొర్రెల పెంపకంలో గృహ వసతి యొక్క ప్రాముఖ్యత శాస్త్రీయ పద్ధతిలో పాకలను ఎలా నిర్మించుకోవాలో సూచించడం జరిగినది. డాక్టర్ శశాంక్ గొర్రెలలో వచ్చే వివిధ వ్యాధులు, వాటి యొక్క నివారణ గురించి శిక్షణ ఇవ్వడం జరిగినది. డాక్టర్ సౌమ్య గొర్రెల పెంపకంకు ఉపయోగపడే పశు గ్రాసాలు, మరియు పెంచే పద్ధతులను తెలియజేశారు. డాక్టర్ వెంకట్ రాజు గొర్రెల కు సంబంధించిన కేంద్ర మరియు రాష్ట్ర పథకాల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ పార్థసారతి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకే ట్రస్ట్ ఏర్పాటు

- 8 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు
- చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 11 (జనం సాక్షి) :** పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం కంటి ఆపరేషన్లకు ఎంపికైన 8 మంది పేదలకు కంటి ఆపరేషన్లు చేయించేందుకు వారిని బెల్లంపల్లి లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రికి పంపించారు. వీరికి భోజనాలు పెట్టించి, వాన సదుపాయం కల్పించి బెల్లంపల్లికి పంపించారు. ట్రస్ట్ ఏర్పడిన సందర్భంగా ఎంతోమంది పేదలకు కంటి చూపు ప్రసాదించేందుకు నేత్ర వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మంగళవారం కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ హాస్పిటల్లో పేదలకు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కళ్ళజోళ్ళు, మందులు పంపిని చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# నేడు సిఎం కప్ క్రీడ పోటీలు

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 11 ( జనం సాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగాజు నగర్ మండల స్థాయి ముఖ్యమంత్రి ( సీఎం) కప్ క్రీడ పోటీలు గురువారం ఉదయం 10 గంటలకు కాగజ్ నగర్ పట్టణంలోని జవహర్ నవోద య విద్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించబడతాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడ పోటీల్లో కాగజ్ నగర్ మున్సిపాలిటీ, మండలంలోని క్రీడాకారులు పాల్గొంటారని ఎంపీడీవో తెలిపారు.

## సిల్వర్ క్రౌన్ హైస్కూల్లో ఉత్సాహంగా ఫుడ్ ఫెస్టివల్

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 11 (జనం సాక్షి) :** నగరంలోని 43వ డివిజన్ పరిధి రంగశాయిపేట శివారు బెస్తం చెరువు దగ్గర గల సిల్వర్ క్రౌన్ హై స్కూల్లో విద్యార్థులు బుధవారం ఫుడ్ ఫెస్టివల్ ను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మామునూరు ఇన్స్పెక్టర్ రమేష్ మరియు సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, కృష్ణవేణి లు హాజరై రిబ్బన్ కట్ చేసి ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపల్ కూచన కవిత అతిథులతో కలిసి విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ ను పరిశీలించి వంటకాలను రుచి చూశారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా రకరకాల వంటలు తయారు చేయడం నిజంగా అభినందించదగ్గ విషయమని తెలిపారు. అలాగే విద్యార్థులు బయటి జంక్ ఫుడ్స్ వంటి ఆహార పదార్థాలు తినకుండా ఇంటి వద్ద తయారుచేసిన పోషక ఆహారాన్ని తినాలని సూచించారు. ప్రిన్సిపల్ కూచన కవిత మాట్లాడుతూ సుమారు 90 రకాల వంటకాలు విద్యార్థిని విద్యార్థులు స్వయంగా తయారుచేసి



ప్రదర్శించినట్లు తెలిపారు. ఆధునిక మరియు సాంప్రదాయక వంటకాలతో విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఫుడ్ ఫెస్టివల్ లో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్, ప్రిన్సిపల్ కూచన కవిత ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కూచన కవిత, డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 108 వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**బచ్చన్నపేట డిసెంబర్ 11 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని పి ఎస్ సి హాస్పిటల్లో నూతన 108 వాహనాన్ని జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి



బుధవారం జెండా ఊపి ప్రారంభించారు దావకానలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని పెద్ద మండలం గా ఉన్న బచ్చన్నపేటకు ముందుగా 108 వాహనాన్ని సమకూర్చినందుకు అధికారులకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మండల కేంద్రంలోని దావఖానాలో డాక్టర్లు. సిబ్బంది ఎంతో మంచిగా సేవలు అందిస్తున్నారని కొన్ని పరికరాలు లేవని అవి వెంటనే పై అధికారులతో మాట్లాడి సమకూరుస్తానని తెలిపారు. ఆశ వర్కర్లు తమ సమస్యలు విన్నవించుకోగా వారి సమస్యలను అసెంబ్లీలో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని చుట్టూ ఉన్న గ్రామ ప్రజలు 108 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది. సీనియర్ నాయకులు ఇర్రి రమణారెడ్డి. పులిగిల్ల పూర్ణచందర్ .బోడిగం చంద్రారెడ్డి. గంగం సతీష్ రెడ్డి. కొండి వెంకటరెడ్డి.దూడల కనకయ్య. ఈదులకంటి ప్రతాపరెడ్డి. సిద్ధిరామిరెడ్డి. గంధ మల్ల నరేందర్. వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి. ఎండి ఫెరోజ్.మధు ప్రసాద్ పాల్గొన్నారు

# క్రీడాకారులకు పండ్లు పంపిణీ



**పాలకుర్తి, డిసెంబర్ 11 (జనం సాక్షి) :** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాసు హరీష్ గౌడ్ క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో భాగంగా బుధవారం క్రీడాకారులకు హరీష్ గౌడ్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారుడు తమ ప్రతిభను కనబరిచి, జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

## మెనూ చార్జీలు పెంచకుండా విద్యార్థులకు రెండు కూరలు, మూడు కోడిగుడ్లు ఎలా అందిస్తారు?

**మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు పరం చేసే విధానాన్ని విరమించుకోవాలి : ఏఐటీయూసీ**



**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 11(జనంసాక్షి) :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంత్రి సీతక్క కి వినతిపత్రం అందించడం జరిగినది. అనంతరం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు వంట కార్మికులు ర్యాలీ గా బయలుదేరి మజీధ్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలు చిన్న పిల్లలకు రూ 6-19/-, పెద్దపిల్లలకు రూ 9-29/-, ఈ నెల నుండి ఇస్తున్నారు. కోడిగుడ్డుకు ప్రభుత్వం రూ 5/-లు చెల్లిస్తుంటే మార్కెట్లో రూ 7/- నుండి రూ 8/- కి లబిస్తుంది, ఇలాంటి పరిస్థితుల్లో మెనూ చార్జీలు పెంచకుండా రెండు కూరలు, మూడు కోడిగుడ్లు ఎలా అందిస్తారో కలెక్టర్, మరియు జిల్లా విద్యాశాఖాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక సారి ఆలోచించాలని సూచించారు. ఈ సాకులతో కొందరు అధికారులు వంట కార్మికులను తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు ఎంత వరకు సమంజసం అన్నారు. కనుక విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలంటే మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ 25 చెల్లించాలని, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని అలా చేయలేని పక్షంలో కోడిగుడ్లు అందించడం జరుగదు అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన రూ 10 వేల వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం మండలాల నుండి వంట కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బంది నర్సయ్య, నాయకులు ముత్యాల రాజు,కొక్కుల రాజేందర్, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు, సామల రమ, గున్నాల రాజకుమారి, 250మంది కార్మికులు పాల్గొన్నారు.

## తాగునీటి కొరత తీర్చిన మాజీ ఎంపీటీసీ

**కాటారం డిసెంబర్ 11 జనం సాక్షి :** మండల కేంద్రమైన జక్కు నరసింహులు కాలనీలో బోరు మోటర్ చెడిపోయి త్రాగునీటికి చాలా ఇబ్బందులు పడ్డారు.



అధికారులకు ఎన్నిసార్లు విన్నమించిన స్పందించకపోవడంతో మాజీ ఎంపీటీసీ తోట జనార్ధనకు విన్నవించుకున్నారు. నీటి సమస్యతో ఎన్ని రోజులు ఇబ్బంది పడ్డ అధికారులు స్పందించలేదు, గ్రామపంచాయతీ సర్పంచి లేకపోవడం నిధులు కూడా లేకపోవడం వలన గ్రామ కార్యదర్శి మోటార్ కాలిన స్పందించలేదు ,. ప్రజలు మాజీ ఎంపీటీసీ కలవడం జరిగింది వెంటనే స్పందించి కొత్త మోటారును బిగించి ప్రజలకు నీరు అందించారు. సహజంగా ఇప్పుడు నిధులు ఉండవు కానీ అతను సొంత ఖర్చు పెట్టినట్లు తెలియజేశారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలి

◆ ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, డిసెంబర్ 11 (జనంసాక్షి):** రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలని,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి సింగరేణి ఏరియాలో 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు సందర్భంగా, తనిఖీ బృందం కేటీకే 6 ఇంక్లైన్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ సైదులు పాల్గొన్నారు, అదే విధంగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. కంపెనీ లక్ష్యాల గురించి మాట్లాడు రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు, స్వీయ రక్షణ తో కూడిన ఉత్పత్తి, యంత్రాల పనిగంటలు పెంచాలి అని భూగర్భగనుల ఖర్చులు తగ్గిస్తూ ఉత్పత్తి పెంచాలి. అని సూచించారు. లేకుంటే సింగరేణి మనుగడకు నష్టం వాటిల్లుతుందని అన్నారు.. రక్షణతో కూడిన లక్ష్యాలను చేరుకోవాలని ఖచ్చితంగా సూచించారు. కార్యక్రమంలో ఏజెంట్ 1 గ్రూప్ జె. వెంకటరమణ , ఏరియా రక్షణ అధికారి జి .యల్. ప్రసాద్,గని మేనేజర్ రామ్ బరోస్ మహతో, గని రక్షణ అధికారి జి .నాగరాజు, సింగరేణి అధికారులు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, ప్రాతినిధ్య సంఘం బ్రాంచ్ నాయకులు బొడ్డు అశోక్, కార్మిక నాయకులు, సింగరేణి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలి

◆ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి



**తొర్రూరు , డిసెంబర్ 11 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలని తోరూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడలను పరిశీలించారు. అనంతరం బుధవారం నిర్వహించిన క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని,ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మాజీ వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, కాంగ్రెస్ నాయకులు వెన్నెం సోమిరెడ్డి,కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల కిషన్ రెడ్డి, బైరుపాక వెంకన్న, యువజన నాయకులు పరుశురాములు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీల సందర్శించిన మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్



**పర్వతగిరి,డిసెంబర్11 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రం తెలంగాణ ఆదర్శ పాఠశాల మోడల్ స్కూల్లో జరుగుతున్న సీఎం కప్ క్రీడలను సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్. విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో ముందుండాలని శ్రీనివాస్ నాయక్ అన్నారు ఈ ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులకు క్రీడా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. సీఎం కప్పుకు ఎంపికైన క్రీడాకారులకు భారీ ఎత్తున సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎంఈఓ లింగారెడ్డి గారు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఆయా స్కూల్లో పీటీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ సరోజన లచ్చు నాయక్, బండి సాయిలు, బోట్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సాధనకై ఉద్యమాలు ఉధృతం చేస్తాం

◆ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి దావూద్



**ఏటూరునాగారం,డిసెంబర్ 11(జనంసాక్షి):** సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం బండారి నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నూతనంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికైన ఎండి దావూద్ మాట్లాడుతూ ఈనెల 6, 7 తేదీలలో జరిగిన జిల్లా రెండవ మహాసభలను జయప్రదానికి ఆర్థికంగా, హార్థికంగా సహకరించిన ఉద్యోగులకు, రైతులకు, కార్మికులకు వ్యవసాయ కూలీలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి జయప్రదానికి కృషిచేసిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా,యూట్యూబ్ ఛానల్స్ మిత్రులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతాంగ, కార్మికుల, ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని ఇప్పటి వరకు ఏదైతే ఉద్యమాలు నిర్వహించారో అంతకు రెట్టింపు ఉత్సాహంతో సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి పది సంవత్సరాలు మన రాష్ట్రాన్ని వెనక్కి తీసుకువెళ్లారని బడ్జెట్లో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా చేసి ఇప్పుడు ఫామ్ హౌస్ కు పరిమితమైయ్యాడని గత ప్రభుత్వ పాలకూలకు భిన్నంగా పరిపాలించాల్సిన ప్రస్తుత ప్రభుత్వం అంతకుమించిన బొంతలాగా అయ్యిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ పాలన లాగా కాకుండా ఏదైతే ప్రజాపాలన అంటున్నారు అది చేసి నిరూపించుకోవాలిగాని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకొని అబ్బంగడుపుకోవద్దని హితవు పలికారు. ఏదైతే ఆరు గ్యారెంటీ లు అన్నారో అవి అమలు చేయాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, సన్నధాన్యం పేరుతో ముతక ధాన్యానికి బోనస్ ఇవ్వడం లేదని రైతుల పండించిన ప్రతి గింజలకు ప్రకటించాలని, రుణమాఫీ రెండు లక్షలకు అనేకసార్లు డెడ్లైన్లు పెట్టారు కాని ఇంతవరకు అమలు పరచలేదని, ఈ ప్రాంతంలో రైతులు ఎక్కువగా మిర్చి, వరి పండిస్తుంటారని మిర్చి ధర లేనప్పుడు దాచి పెట్టుకోవడానికి గుంటూరు, వరంగల్, ఖమ్మం లాంటి సుదూర ప్రాంతాలకు తీసుకు వెళ్లాల్సి వస్తుందని సీతా గిడ్డంగులు ఏర్పాటు చేసి మిర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి చిటమట రమేష్, మండల కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, బోట కృష్ణ, జాగటి రవితేజ,బాలాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో

# ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం



**పర్వతగిరి, డిసెంబర్11,(జనంసాక్షి):** పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం మరియు దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంనకు స్థానిక పశువైద్య అధికారి డీఆర్ కె రాజు ముఖ్యఅతిథిగా హాజరై రైతు లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదు డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యాధికారి డీఆర్ కె రాజు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 92పశువులు రాగా 54ఎదుకు రాని పశువులకు 32దూడలకు నట్టల నివారణ మందులు 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ కె రఘువీర్,గోపాలమిత్రులు డి కుమారస్వామి,పి వెంకటేశ్వర్లు,బి లక్షమయ్య , గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

◆ ఎంఈఓ ఇర్రి వెంకట్ రెడ్డి



**బచ్చన్నపేట డిసెంబర్ 11 (జనంసాక్షి):** చదువుకుంటున్న ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బచ్చన్నపేట మండల ఎంఈఓ ఇర్రి వెంకట్ రెడ్డి . ఎంపీడీవో శ్రీనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ గ్రామీణ క్రీడోత్సవాలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతను క్రీడల్లో భాగస్వాములను చేయడం ద్వారా శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా దేశభక్తిని పెంపొందించడానికి క్రమశిక్షణను నేర్పించడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులతో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు కబడ్డీ. కోకో. వాలీబాల్ లాంటి ఆటలను ఆడించారు. జిల్లా స్థాయికి క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకట రెడ్డి. వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీమతి రమాదేవి. ఎండి ముస్తఫా ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ



**చిట్యాల డిసెంబర్ 11 (జనంసాక్షి):** మండల కేంద్రంలో బుధవారం పాటల పల్లకలో 32 గంటలు దగాపడ్డ కళాకారుల డప్పుల మోత పోస్టర్ను ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కళాకారుల సంఘం నాయకులు జన్నె యుగంధర్,జిల్లా ఇన్చార్జ్ కొండ్ర కుమార్ హాజరయ్యారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. నేడు ,రేపు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పాటల పల్లకిలో 32 గంటల దగాపడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమం ప్రముఖ కవి నాయకులు కిషోర్ ఆధ్వర్యంలో జరుగు తున్న ఈ సభకు మన రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్సీలు ప్రజానీతులు ప్రజాప్రతినిధులు తెలంగాణ ప్రముఖ కళాకారులు పాల్గొంటారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కళాకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జానపద గేయ రచయితలు దాసారపు నరేష్, మ్యాదరి సునీల్, వైనాల రమేష్, గాయకులు పుల్ల ప్రతాప్, కోట మహేష్, మంద జగన్, దూడపాక శ్రీనివాస్, డప్పు రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూస్ అందజేత



**నల్లబెల్లి, (జనంసాక్షి):** మండలంలోని పంతులు పల్లె ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నాగరాజుపల్లె మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి ఉచితంగా షూస్‌ను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి, ఏఏపీసి చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్, పంచాయతీ కార్యదర్శి విష్ణు, ఉపాధ్యాయులు రాజన్ బాబు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్షల్లో బయోమెట్రిక్ ఇన్ ఇన్విజిలేటర్ల పాత్ర కీలకం

◆ **అదనపు కలెక్టర్ సంధ్యారాణి**




**వరంగల్ ప్రతినిధి : డిసెంబర్ 11(జనంసాక్షి):**గ్రూప్ 2 టీజీపీఎస్సీ డిసెంబర్ 15,16 తేదీలలో నిర్వహించే పరీక్షకు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్‌లు నిర్వహించే సాంకేతిక పరమైన పాత్ర కీలకమైందని వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.ఈ ట్రైనింగ్‌కి జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్యాం ప్రసాద్‌లు పాల్గొని బయో మెట్రీక్ అటెండెన్స్ యాప్ ఎలా ఉపయోగించాలో పిపిటీ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ బయోమెట్రిక్ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా నిర్వహణలో బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు పాత్ర కీలకం అని అన్నారు. జాగ్రత్త గా అభ్యర్థుల అటెండెన్స్ తీసుకోవాలని అన్నారు.జిల్లాలో 28 పరీక్ష కేంద్రాలకు గాను 11,309 అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, అందుకుకు గాను 86 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు ట్రైనింగ్ ఇవ్వడమైనది. 160 అభ్యర్థులకు ఒక్క బయోమెట్రిక్ చొప్పున 86 బయోమెట్రిక్ టాబ్స్ ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమాల్లో బయోమెట్రిక్ ఇన్విజిలెటర్లు, కలెక్టరేట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో రెండవ రోజు

# ఉత్సాహంగా ఉల్లాసంగా సాగిన సీఎం కప్ క్రీడలు

◆ **మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడలు:డివైఎస్ఓ సత్యవాణి**



**చెన్నారావు పేట, డిసెంబర్ 11(జనంసాక్షి):**మండల కేంద్రము లోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ రెండవ రోజు పోటీలు ఉల్లాసంగా,ఉత్సాహంగా సాగాయి.ఖోఖో, వాలీబాల్ ,కబడ్డీ క్రీడాంశాలలో చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల నుండి క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.రెండవ రోజు పోటీలకు ముఖ్య అతిథిగా డివైఎస్ ఓ సత్యవాణి హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి భ గల క్రీడాకారులను వెలికి తీసి మట్టిలో మాణిక్యాలుగా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలను గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నిర్వహిస్తుందన్నారు. క్రీడల ద్వారా సమిష్టి భావన పెంపొందుతుందని,సహకార స్ఫూర్తి అలవడుతుందని,గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని, వారికి సరైన క్రీడా సౌకర్యాలు,వసతులు కల్పిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని,వరంగల్ జిల్లాకు చెందిన ఇరిగేసి అర్జున్ చెస్ లో వరల్డ్ నెంబర్ 2 గా ఉండటమే ఇందుకు తార్కాణమని తెలిపారు.చెన్నారావుపేట మండలంలోని వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు ఉత్సాహంతో గ్రామ, మండలస్థాయి సీఎం కప్ క్రీడల్లో పాల్గొన్నారని, ఇదే విధమైన స్ఫూర్తితో జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని కోరారు.కబడ్డీ పురుషుల విభాగంలో మొదటి స్థానం ఉప్పరపల్లి, రెండవ స్థానం సిద్ధార్థ హై స్కూల్, కబడ్డీ మహిళల విభాగంలో మొదటి స్థానం అమీనా బాద్, రెండవ స్థానం పాపయ్యపేట, వాలీబాల్ పురుషుల విభాగంలో మొదటి స్థానం అమృ తండా, రెండవ స్థానం సిద్ధార్థ హైస్కూల్,వాలీబాల్ మహిళల విభాగంలో మొదటి స్థానం అమృతండా,రెండవ స్థానం అమీనాబాద్,ఖోఖో పురుషుల విభాగంలో ప్రథమ స్థానం ఉప్పరపల్లి, ద్వితీయ స్థానం అమృతండా,ఖోఖో మహిళల విభాగంలో మొదటి స్థానం ఉప్పరపల్లి, రెండవ స్థానం చెన్నారావుపేట కేజీబీవీ పొందారని సీఎం కప్ క్రీడల మండల ఇన్చార్జి వీరగోని స్వప్న తెలిపారు.వ్యాయామ ఉపాధ్యాయులు స్వప్న,బిక్షపతి,రమేష్,కమలమ్మ, మంజుల,నరసింహ నేతృత్వంలో క్రీడా పోటీలు నిర్వహించారు.

# సీఎం కప్ క్రీడలు ప్రారంభం



**నడికూడ, డిసెంబర్ 11 (జనంసాక్షి):**నడికూడ మండల కేంద్రంలో సీఎం కప్ ఆటల పోటీలను బుధవారం రోజున మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉంటామని, యువకులు క్రీడలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి జిల్లా ,రాష్ట్ర స్థాయిలో రానించిచి సీఎం కప్ గెలుచుకోవాలని అన్నారు. చదువుతో పాటు క్రీడలు ముఖ్యమైనవని, ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు అవకాశాలు ఉంటాయన్నారు.మండలం లోని అన్ని గ్రామాల యువకులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో,రన్నింగ్ ఇతర క్రీడలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంపిఓ చేతన్ కుమార్ రెడ్డి, ఎంఈఓ హనుమంత రావు, అబ్జర్వర్ దేవరకొండ ప్రభుదాస్, పిడి ప్రేమనందం, పిఈటిలు శివ, ప్రతిభ రాణి అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వంగర గ్రామంలో సీపీఐ

# జిల్లా సమితి సభ్యుడు మృతి

◆ **నివాళులర్పించిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి**



**భీమదేవరపల్లి డిసెంబర్ 11(జనంసాక్షి):** హన్మకొండ జిల్లా సీపీఐ కౌన్సిల్ సభ్యులు మంచాల తిరుపతి అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు.ఈ ఘటన భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామానికి చెందిన తిరుపతి గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడిగా పని చేశారు.అయన మృతి పట్ల సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు,రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్,సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, అయన మృతి దేనికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోట బిక్షపతి,ఉట్కూరి రాములు,కార్ర లక్ష్మన్న, బత్తిని సదానందం, ఆదరి రమేష్,రావుల తిరుపతి,బోడ బాలరాజు,మర్రి శ్రీనివాస్, తదితరులు నివాళులర్పించరు.

# ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి



నూగూర్ వెంకటాపురం డిసెంబర్ 11(జనంసాక్షి):సినీ నటుడు మోహన్ బాబు టీవీ 9 ప్రతినిధి పైన చేసిన దాడి రాజ్యాంగ విరుద్ధం అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి అన్నారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన ద్వారా మీడియా టివి 9ప్రతినిధి రంజిత్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దేశంలో మీడియా పైన దాడులు తీవ్రం అవుతున్నాయని అన్నారు. మీడియా పైన దాడిని పౌరుల భావ ప్రకటన స్వేచ్ఛ పైన జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. మీడియాపై ఆధార పడి అంచలంచలుగా ఎదిగిన సినీ నటుడు మోహన్ బాబు ఈ విధంగా వ్యవహరించడం తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్దినట్టే అన్నారు. మీడియాకు ఆదివాసీ నవని ర్మాణ సేన అండగా ఉంటుందని పేర్కొన్నారు. దీన్ని ప్రతి పౌరుడు ఖండించాలని ప్రజలను కోరారు. ప్రజలకు పాలకులకు వారధిగా ఉండే మీడియాకు భద్రత అవసరం అని అయన అన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట

◆ **సీఎం కప్ క్రీడలు ప్రారంభించిన తొర్రూరు మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి**



**తొర్రూరు టౌన్,(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నాడని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డిలు అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తహసిల్దార్ శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,తొర్రూరు ఎస్సై ఉపేందర్ లతో కలిసి సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడలను నిర్వహిస్తుందన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉత్సాహానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య,శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ క్రీడాకారుడు ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ,ఎస్ జిఎఫ్ఐ తొర్రూరు జోన్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వినయ్, పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**కాసిపేట డిసెంబర్ 11 (జనంసాక్షి):** కాసిపేట మండలంలోని మల్కపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించిన మండల బీజేపీ అధ్యక్షులు సూరం సంపత్ కుమార్.. విద్యార్థుల సమ్యసలు తెలుసుకొని, భోజన సౌకర్యం నీటి సౌకర్యం గదులు సరిపోవడం లేదు అని ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తమ దృష్టికి తీసుకొని వచ్చారని అన్నారు. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు వాళ్ళకి ఉండడానికి కావలసిన సౌకర్యాలు లేక వేరే ప్రాంతాల నుండి రావడం జరుగుతుందని తెలిపారు. నూతన గదులు, ఉపాధ్యాయులకు క్వాటర్ల నిర్మాణం చేపట్టాలని కోరారు అనంతరం మూడు రోజులు క్రితం కురిసిన వర్షాల వల్ల మల్కపల్లిలో వరి ధాన్యం మొత్తం తడిసిందని, తేమ పేరిట రైతులను ఇబ్బందులను పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు పెద్దపల్లి శంకర్, మల్కపల్లి గ్రామ నాయకులు పడగల మహేందర్, బీజేఎం మండల అధ్యక్షులు మెస్రం తిరుపతి, మండల కోశాధికారి రత్నం కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వేడమ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఇంచార్జి సీడీపీఓ విజయగౌరి



**నిర్మల్ డిసెంబర్11,(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని శరద్ మహల్ సెక్టార్ పరిధిలోని గొల్లపెట్ అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం నిర్మల్ ప్రాజెక్టు ఇంచార్జి సీడీపీఓ విజయ గౌరి సందర్శించారు. ఈసందర్భంగా పిల్లల బరువు, ఎత్తులను చెక్ చేసి అంగన్వాడీ ఉపాద్యా యులకు,పోశకులు పలు సూచనలు చేశారు.పిల్లలకు ప్రతిరోజూ బాలామృతం ,కోడిగుడ్లు, అందజేయాలని, ఎత్తు, బరువు తక్కువగా ఉన్న పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఆకు కూరలు,పుదీనా, కార్వేపాకు,తోట కూర, వాటితో న్యూట్రీ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు,ఆయాలు,పోశకులు పాల్గొన్నారు.